క్లుప్తంగా

నేరడిగొండలో 'బలగం'

నేరడిగొండ: మండల కేంద్రంలో బలగం సినిమాను శనివారం రాత్రి ప్రదర్శించారు. కుటుంబసభ్యుల బంధాలు, ప్రేమ, ఆత్మీయత నేపథ్యంలో సినిమా ఉండడంతో సర్పంచ్ పెంట వెంకట రమణ, ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్ రెడ్డిలు హనుమాన్ ఆలయం వద్ద భారీ స్క్రీన్‌లో సినిమాను ప్రదర్శించారు. ప్రజలు భారీగా తరలివచ్చి సినిమాను తిలకించారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న బానోత్ గజానంద్‌నాయక్

నార్నూర్: మండల కేంద్రంలో నిర్వహించే టీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతీ గ్రామం నుంచి 200 నుంచి 500 మంది కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఆదివారం ఉదయం 10: 30 గంటలకు బైక్ ర్యాలీగా ఆత్మీయ సమ్మేళనం సభకు చేరుకోవాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఆడే సురేశ్, ఎంపీటీసీ పరమేశ్వర్, కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగీర్, సయ్యద్‌ఖాశీం, రాథోడ్ ఉత్తం, షేక్ దాదేఆలి, చౌహాన్ మహేందర్, హైమద్, కొర్ల్లె మహేందర్, లోఖండే దేవురావు పాల్గొన్నారు.

వైద్యులను నియమించండి

నార్నూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రెగ్యులర్ వైద్యులను నియమించాలని బీజేపీ జిల్లా నాయకుడు భిక్షపతి రాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆస్పత్రిలో ఆవరణంలో మాట్లాడారు. ఆరు నెలల క్రితం మండల కేంద్రంలో సీహెచ్‌సీ (30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినా.. ఒక వైద్యుడిని నియమించలేదన్నారు. వైద్యులు లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదన్నారు. వైద్యులను నియమించే వరకు ఆస్పత్రి ఎదుట నిరహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకుడు తొడసం బండు, దేవిదాస్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



అంగన్‌వాడీని పరిశీలిస్తున్న ఎంపీపీ

ఇచ్చోడ: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి అన్నారు. మండలంలోని యాపల్‌గూడ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎంపీటీసీ అభ్యర్థన మేరకు యాపల్‌గూడ అంగన్‌వాడీ కేంద్రం మరమ్మతులకు ఎంపీపీ నిధుల నుంచి రూ. 2 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు దేవురావు, శివకుమార్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన నాయకులు



తరలివెళ్తున్న బీజేపీ నాయకులు

నేరడిగొండ: హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభకు మండల నాయకులు తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు సోనయ్య హీరాసింగ్, జిల్లా కార్యదర్శి జాదవ్ పరుశురాం, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, పట్టణ అధ్యక్షుడు రాథోడ్ రాజశేఖర్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేశ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గట్టు నారాయణ, యువ మోర్చా మండల అధ్యక్షుడు భార్రె లక్ష్మణ్, సాయితేజ, ప్రణీత్ ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు.

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామంలో మేతకు వెళ్లిన గేదె విద్యుత్‌షాక్‌తో శనివారం మృతి చెందింది. శుక్రవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగి కిందపడ్డాయి. ఉదయం నో ముల పండరికి చెందిన గేదె మేత కోసం వెళ్లి విద్యుత్ షాక్ గురై మృతిచెందింది. గేదె విలువ రూ. 60 వేల వరకు ఉంటుందని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.



స్విమ్మింగ్ చేస్తున్న చిన్నారులు

స్విమ్మింగ్ 'కూల్'

- ఆరోగ్యంతో పాటు ఆనందం
- స్విమ్మింగ్ నేర్చుకునేందుకు జనం ఆసక్తి
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక శిక్షణ

ఆదిలాబాద్: జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవితాపంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సూర్యుని ప్రతాపంతో బయటికి రావడానికి ప్రజలు జంకుతున్నారు. ఈ నేపథ్యంలోనే వేసవి నుంచి ఉపశమనం పొందేందుకు పలువురు స్విమ్మింగ్‌పై ఆసక్తిని కనపరుస్తున్నారు. శరీరానికి చక్కని వ్యాయామం అవ్వడంతో స్విమ్మింగ్‌కు ప్రాధాన్యత పెరిగింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని



చిన్నారులతో వ్యాయామం చేయిస్తున్న శిక్షకుడు

ఇండియా ప్రియదర్శిని స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్‌కు చిన్నా పెద్దా తేడా లేకుండా వస్తున్నారు.

ప్రయోజనాలెన్నో..

స్విమ్మింగ్ చేయడం వలన శారీరక వ్యాయామం, అలసట, మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. నీటిలో సమతుల్యత కోసం శరీరంలోని కాళ్లు చేతులే కాకుండా ప్రతి కండరం కదలికల వలన శరీరంలోని క్యాలరీలు తగ్గి, దృఢంగా తయారవుతారు. ఒత్తిడిని దూరం చేసుకుని నిత్యం ఆరోగ్యంగా జీవిస్తారు. హృదయం, ఊపిరితిత్తులు, రక్తప్రసరణ వ్యవస్థల పనితీరు మెరుగుపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ప్రత్యేక శిక్షణ...

జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోని ఈత కొలనుకు చిన్నారులు, యువత చాలా మంది వస్తున్నారు. ప్రత్యేక శిక్షకుల ఆధ్వర్యంలో స్విమ్మింగ్ నేర్పిస్తున్నారు. చిన్నారులు పలు అంశాల్లో నైపుణ్యం సాధించేవరకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పొందిన చిన్నారులు చాలామంది రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించడం విశేషం.

తాకిడి పెరుగుతోంది



రోజురోజుకూ ఎండలు పెరుగుతున్నాయి. దీంతో స్విమ్మింగ్ చేసేందుకు జనం తాకిడి పెరుగుతోంది. ఉదయం, సాయంత్రం శిక్షణ ఇస్తున్నాం. చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

– కొమ్ము కృష్ణ, స్విమ్మింగ్ శిక్షకుడు

భయం పోయింది



నాకు స్విమ్మింగ్ అంటే చాలా ఇష్టం. వన్ టైం స్కూల్స్ స్టార్ట్ అయినప్పటి నుంచి వస్తున్నాను. మొదట్లో చాలా భయపడేదాన్ని, ఇక్కడికి వచ్చిన తర్వాత భయం పోయింది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా.

– శ్రేష్ఠ, 5వ తరగతి, ఎంప్లాయిస్ కాలనీ

క్రమం తప్పకుండా..



శారీరకంగా దృఢంగా ఉండడంతో పాటు మానసికంగా ఒత్తిడి దూరం కావాలనే ఉద్దేశంతో మా బాబును రోజు స్విమ్మింగ్ సాధన చేయిస్తున్నాను. ప్రతిరోజు క్రమం తప్పకుండా తీసుకువస్తున్నాను.

– వందన, రవీంద్రనగర్, ఆదిలాబాద్

'రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయం'

ఉట్నూర్: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయమని బీఆర్‌ఎస్ నాయకుడు జాన్సన్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ విజయం కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతిఒక్కరికీ వివరించి, పార్టీ పటిష్టతకు పాటు పడాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో జాదవ్ శ్రీకాంత్, జాదవ్ రవి, అనుదీప్, అశోక్, సాయి, కొత్తపల్లి మహేందర్, సాజిత్ పాల్గొన్నారు.



జాన్సన్ నాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఆలయ నిర్మాణానికి విరాళం

బోథ్: మండలంలోని సాకెర గ్రామంలో నిర్మించే పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఎంపీపీ తుల శ్రీనివాస్ రూ. 20 వేలు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మీరాబాయి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్, రమేశ్, గోపిచంద్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

బోథ్: మండల కేంద్రంలోని శబరిమాత ఆలయ 10వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. శబరిమాత పాదుకలను పల్లకిలో ఉంచి పలు వీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. భక్తులు భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలపై అవగాహన

ఆదిలాబాద్: ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనుకుంట కాలనీలో శనివారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ ద్వారా అందుతున్న సేవలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆదిలాబాద్ ఆర్టీసీ డీఎం కల్పన మాట్లాడుతూ.. ఆర్టీసీ ద్వారా ప్రజలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని, ప్రజారవాణా వ్యవస్థను ఆదరించాలని కోరారు.



ఆర్టీసీ సేవలను వివరిస్తున్న డీఎం కల్పన

అమరవీరుల వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

ఇంద్రవెల్లి: ఆదివాసీ అమరవీరుల వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు. శనివారం మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆదివాసీ సంఘుల నాయకులు, పెద్దలతో సమావేశమై ఈనెల 20న నిర్వహించే అమర వీరల సంస్మరణ దినోత్సవంపై చర్చించారు. ఆయా గ్రామాల రాయిసెంటర్ సర్‌మెడిలు, పెద్దలు భారీగా తరలిరావాలన్నారు. ఈనెల 15న అమర వీరుల స్తూపం వద్ద వర్ధంతి నిర్వహణపై ఆదివాసీ పెద్దలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు పుర్క బాపురావ్, పెందోర్ పుష్పరాణి, ఆర్క ఖమ్ము, సోయం రాందాస్, కోరెంగా సుంకట్‌రావ్, కనక తుకారం, జుగ్నాక్ భరత్, చహకటి నాగోరావ్, జుగ్నాక్ భరత్ పాల్గొన్నారు.



చర్చిస్తున్న ఆదివాసీ నాయకులు

ప్రకృతివనమా.. క్రీడా ప్రాంగణమా?



ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు పల్లెప్రకృతి వనం, యువకులు క్రీడలు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ కొన్ని గ్రామాల్లో అధికారులు నామమాత్రంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి చేతులు దులుపేసుకున్నారు. గతంలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనం పక్కనే క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేసి వదిలేశారు. అసలు ఇది పల్లెప్రకృతి వనమా? క్రీడా ప్రాంగణమా? అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. – తాంసి

ప్రయాణం.. ప్రమాదకరం



ప్రమాదం అని తెలిసినా.. ప్రజలు ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. శనివారం 44వ జాతీయ రహదారిపై ఓ ఆటో టాప్‌పైన కూర్చుని ప్రయాణించారు. ముగ్గరు కూర్చునే ఆటోలో ఏకంగా 18 మందిని కూర్చోబెట్టారు. ఎదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – బోథ్

జిల్లా వాసికి డాక్టరేట్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన లెక్చరర్‌కు డాక్టరేట్ లభించింది. పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన బిర్కుర్‌వార్ రవీందర్ ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర లెక్చరర్‌గా పని చేస్తున్నారు. రాంచీలోని రాధా గోవింద్ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో చేసిన పరిశోధనకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. దీంతో ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ స్వామి, తోటి అధ్యాపకులు అభినందించారు. అలాగే ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మరో అధ్యాపకురాలు బారడి అర్చన జంతుశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఆమె ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు.



రవీందర్

నేడు ప్రమాణ స్వీకారం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా ఓసీ సంఘాల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని ఆదివారం టీఎన్జీవోస్ భవన్‌లో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతం శివప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి ఓసీ కుల బంధువులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

బేల: మండలంలోని సదల్‌పూర్ గ్రామంలోని ఇంగ్లిష్ మీడియం ఎస్టీ బాలికల మినీ గురుకులం ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మాల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి 30 సీట్లు ఉన్నాయని, వచ్చే నెల 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 95730 23331కు సంప్రదించాలని కోరారు.

అటెన్షన్ ప్లీజ్.. పెంటకుప్పలతో దుర్గంధం



తలమడుగు: మండలంలోని రుయ్యాడి గ్రామంలో నిర్మించిన రైతు వేదిక ఎదుట కొంతమంది పెంట కుప్పలు వేస్తున్నారు. దీంతో రైతు వేదికకు వచ్చే రైతులకు దుర్గంధం వస్తుందని వాపోతున్నారు. అధికారులు స్పందించి పెంట కుప్పలను తొలగించాలని కోరుతున్నారు.

– సంబంధిత అధికారి: మహేందర్, ఏవో, ఫోన్: 77803 31429

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

కైలాస్‌నగర్: బీఆర్‌ఎస్ హయాంలోనే జిల్లా అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని 3వ వార్డు పరిధిలోని జీడీసీ కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. వార్డ్ కౌన్సిలర్ సాయి ప్రణయ్, కాలనీవాసులతో కలిసి పనులు ప్రారంభించారు. అలాగే 222 మంది లబ్ధిదారులకు పెన్షన్ కార్డులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. మూడో వార్డు పరిధిలో ఇప్పటి వరకు రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి పాటు పడుతోందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, నాయకులు అశోక్, ఈశ్వర్, ప్రభ, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న జోగు ప్రేమేందర్

27న 'కవ్వాలి'

ఆదిలాబాద్‌రూరల్: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 27 కపిల్ వస్తూ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో కవ్వాలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు బాబు గజబారే, వంజారే సంగీత తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు దయానంద్ కాంబ్లే, వంజారే స్వాగత్, సర్వే ఆనంద్, అజయ్, లలితా, రతన్ బాయి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాంజీగోండ్ వర్ధంతి విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని బట్టిసావర్‌గాం శివారు ప్రాంతంలోని కుమరం భీం గూడ కాలనీలో ఆదివారం నిర్వహించే రాంజీగోండ్ వర్ధంతిని ఆదివాసీలు విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా అధ్యక్షుడు గోడం గణేశ్ కోరారు. శనివారం కుమరం భీం గూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా మర్సుకోల రాంజీగోండ్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా.. ఆదివాసీల తలరాత మాత్రం మారడం లేదన్నారు. కుమరం భీం, రాంజీగోండ్, బీర్సాముండా లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని, ఆదివాసీ హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శి వెట్టి మనోజ్, ఉపాధ్యక్షుడు కుమ్ర శ్యాంరావ్, గోడం రేణుకా, ఉపాధ్యక్షురాలు ఉయిక ఇందిరా, డివిజన్ అధ్యక్షురాలు మెస్రం గంగాదేవి, ఆత్రం గణపతి పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ఉట్నూర్: అన్ని మతల సారాంశం ఒక్కటేనని, ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. శనివారం మండలంలోని లక్కారం చర్చిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కరినొకరూ గౌరవించుకుంటూ.. ముందుకు సాగాలన్నారు. అనంతరం యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రజలను పాపుల నుంచి రక్షించుటకు ఏసుప్రభువు వస్తారని వివరించారు. కార్యక్రమంలో సీఎస్ఐ, బిలీవర్స్, మోరియా, హెబ్రోన్, ఐఈటీ చర్చిల పాస్టర్లు కుమార్, సీహెచ్‌ఆర్ జోసెఫ్, రాజరత్నం, శాంతికుమార్, బిరుదుల లాజర్, లింగంపల్లి చంద్రయ్య, శ్రీనివాస్, మనోహర్ పాల్గొన్నారు.



రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న క్రైస్తవులు

ఐడియా అదిరింది..



తాంసి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలో నిర్వాహకుడు విలాస్ నీటి వృథా అరికట్టేందుకు వినూత్న పద్ధతి పాటిస్తున్నాడు. వాటర్ బాటిళ్లకు చిన్న చిన్న రంధ్రాలు చేసి వాటిని నేరుగా మోటార్ పైప్‌కు బిగించాడు. మోటార్ ఆన్ చేయగానే పైప్‌ద్వారా నీరు తుంపర్లుగా మొక్కలపై పడుతోంది. నీరు వృథా కాకుండా మొక్కలకు అందిస్తున్నానని తెలిపాడు.